లోనే వుంటుంది. కానీ విచిత్రం—ఒక దొంగతనానికి మరో దొంగతనానికి సాపత్యం లేదు. మానభంగాలూ, హత్యలూ, దోపిడీలూ, సజీవ దహనాలూ, దహన కాండలూ....వీటన్నిటి వెనకా అదృశ్య హస్తం వుండి వుండాలి. అన్నీ పథకం ప్రకారం విభిన్న రీతులలో జరుగుతోన్నాయి. ఆచూకీ దొరకటం చాలా కష్టంగా వుంది" రమణమూర్తి వినయంగా వివరించాడు.

"షిట్! ఇన్ని జరిగినా మనం నత్త నడకే నడుస్తోన్నామన్న మాట. యెక్కడేసిన గొంగళీ—అక్కడే...."

"కాయశక్తులా ప్రయత్నిస్తోన్నాం సార్!"

శ్రీపతి తల పంకించాడు. యాష్ను ట్రేలో దులిపి ఓ నిముషంపాటు పొగ పీల్చాడు. తరువాత సిగార్ను ట్రేలో పడేసి "ఖాదర్ బాబా గురించి విన్నారా?" అన్నాడు.

ఖాదర్ బాబా— పేరు వినగానే అందరి వూపిరి ఒక్కసారి ఆగిపోయింది. ఎయిర్ కండిషన్డ్ గది ఎలక్ట్రికల్ ఓవన్లా మారిపోయింది. అందరి యూనిఫారాలూ చెమటతో తడిసిపోయాయి. ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. ఇన్స్పెక్టర్ అవినాష్ పరిస్థితి మరోలా వుంది. అతని మొహంలోకి రక్తం వుబికి వచ్చింది. కళ్ళు చింతనిప్పుల్లా కణకణ లాడాయి. దవడ కండరాలు బిగుసుకుపోయాయి. గుప్పిళ్ళు బిగుసుకున్నాయి.

శ్రీపతి అక్కడి వాతావరణంలో వచ్చిన మార్పును పసిగట్టాడు. "రిలాక్స్! డోంట్ అన్ నెససర్లీ గెట్ ఎక్సైటెట్" అని అందర్నీ ఓమారు చూసి మళ్ళా ప్రారంభించాడు. "మొన్న జూలైలో నాగమునిగారి కారు దొంగ

తనం జరిగింది. ఆ కారుని భువనేశ్వర్లో అమ్మజూపితే ఒరిస్సా పోలీసులు ఇద్దర్ని అనుమానించి అరెస్టు చేశారు. వాళ్ళదగ్గర మన రాష్ట్రంలో దోచుకోబడిన నోట్లు కొన్ని దొరికాయి. వారిద్దరూ ఖాదర్ బాబా అనుచరులని ఒరిస్సా పోలీసులు అనుమానిస్తున్నారు" అన్నాడు శ్రీపతి.

రమణమూర్తి నీళ్ళు నమిలాడు.

"హోమ్ మినిస్టర్ ఫోన్ చేశాడు. మనకి చేతకాక పోతే కేసును సి.బి.ఐ.కి ఒప్పచెబుతానన్నాడు. మనకి ఏయింత నామోషీయో ఆలోచించండి" అన్నాడు శ్రీపతి.

అక్కడున్న ఆఫీసర్ల దవడ కండరాలు వాళ్ళ ప్రయత్నాలు లేకుండానే బిగుసుకొన్నాయి.

"వెల్! మీరు విషయాన్ని అర్థం చేసుకున్నట్లున్నారు. ఇప్పుడు ఏం చేద్దామో చెప్పండి" అన్నాడు శ్రీపతి.

సత్తిరాజు గొంతు సవరించుకున్నాడు "ఏముంది సార్, మనవాళ్ళను తీసుకొని చింతపల్లి, పాడేరు అడవులను గాలిస్తే పోతుంది" అన్నాడు.

"అదంత మంచి పద్ధతి కాదు. ఎన్‌కౌంటర్ జరిగితే సంభవించే పరిణామాలు మరోలా వుంటాయి. మనకి కావలసింది ఖాదర్ బాబా! అతడు ఎక్కడున్నాడో మనకు యిదమిద్ధంగా తెలియదు. చింతపల్లిలో వున్నాడేమోనన్న అనుమానం తప్ప మనకు అతని స్థావరం తెలియదు. అదీగాక చింతపల్లి, గూడెం మొదలయిన ప్రాంతాల్లో నక్సలైట్లు వున్నారు. మనం వాళ్ళను రెచ్చగొట్టినట్లవుతుంది, అసలే వాళ్ళు మనమీద పని గట్టారు. రూరల్ ఎస్.పి.కి బెదిరింపు వుత్తరాలు కూడా పంపారు."

"యస్! సర్! అదీ పాయింటే!" అన్నాడు రమణ మూర్తి.

"యస్! అందుకే ఈ ఎసైన్ మెంట్ ను, ఎవరికో ఒకరికి అప్పజెప్పదల్చాను. మిమ్మల్ని ఇక్కడ రమ్మన్న కారణం కూడా అదే!"

అంతలో అవినాష్ చటుక్కున లేచి నుంచున్నాడు. "సార్! అవకాశం యిప్పిస్తే, నేను వాడిని పట్టుకుంటాను సార్!" అన్నాడు.

శ్రీపతి కళ్ళల్లో నీళ్ళు సుళ్ళు తిరిగాయి. తన ఉద్యోగంలో జాలీ దయా వుండరాదని అతనికి తెలుసు. అయినా తన ప్రాణస్నేహితుడు శర్మ అతని కళ్ళముందు మెదిలాడు. సంవత్సరం క్రితం శర్మ కూడా సరిగ్గా యిలాంటి నిర్ణయాన్నే తీసుకుని ప్రాణంమీదికి తెచ్చుకున్నాడు. ఇప్పుడు మళ్ళీ తను అతని కొడుకును బలియ్యలేడు. అందుకే తటపటాయించాడు.

"ఆవేశం వద్దు. నువ్వు కుర్రాడివి. తొందరపడితే ప్రమాదం. అందులోనూ ఇంకా పెళ్ళి చేసుకొని పట్టుమని పదిరోజులయినా కాలేదు. ఓ నెలరోజుల పాటు సెలవు తీసుకొని హనీమూన్ కు వెళ్ళు" అన్నాడు.

"లేదు సార్! నన్నాపకండి. ముందుగా ఆ దుర్మార్గుడిని ఉరికంబం ఎక్కిస్తేగానీ, నాకు మనశ్శాంతి లేదు సార్. నా తండ్రి చితిమంటలు నా గుండెలను పేల్చేస్తున్నాయ్ సార్. నాకు హనీమూన్ కన్నా నా తలిదండ్రుల చితిల దగ్గర చేసిన ప్రతిజ్ఞే ముఖ్యం. నన్ను ఆశీర్వదించి యీ పనిని నాకు ఒప్పగించండి సార్!" అన్నాడు అవినాష్.

అతని పట్టుదలకు శ్రీపతి ముచ్చటపడ్డాడు. కాదన్నా

పోతుంది" అన్నాడు ఖాదర్ బాబా.

శర్మ ఒక్కక్షణం సంశయించాడు. మరుక్షణం అప్రయత్నంగా "ఎక్కడ నుండి?" అన్నాడు.

"ఎస్.పి. బంగ్లా నుండి."

శర్మ వులిక్కిపడ్డాడు. తూలి ముందుకు పడబోయి తమాయించుకున్నాడు. 'ఎంత ధైర్యం? తన బంగ్లా నుండి; తనకు ఫోన్ చేస్తాడా? తన వాళ్ళందరూ చచ్చారా?'

ఖాదర్ బాబా తెరలు తెరలుగా నవ్వాడు. అతడి నవ్వు శర్మ గుండెల్ని పిండుతోంది. "నువ్వేం ఆలోచిస్తున్నావో నాకు తెలుసు. నీ యింట్లో జొరబడి నిన్నే బెదిరిస్తోన్నాను అంటే ఈ ఖాదర్ బాబా యెంతటి అసాధ్యుడో నీకు బోధపడి వుంటుంది. అందుకే మా వాళ్ళను మర్యాదగా వదిలెయ్!" అన్నాడు.

"ఇంపాసిబుల్ ...."

"సరే నీకు మళ్ళా రేపు ఇదే సమయానికి ఫోన్ చేస్తాను. ఆలోచించుకో. ఈలోగా నీకు నా గురించి తెలియచెప్పాలి. చిన్న సేంపిల్ చూపిస్తాను."

శర్మ గుండెల్లో రాయి పడింది. దుర్మార్గుడు యేం చేస్తోన్నాడో యేమిటో? "చూడు మిస్టర్! నువ్వు చేస్తోన్నది మంచిపని కాదు. మర్యాదగా చట్టానికి లొంగిపో" అన్నాడు.

"మరో పది నిముషాలలో నువ్వు యింటికి వచ్చి. చూసుకో, నల్లై యేళ్ళు పడిలో పడినా నీ పెళ్ళాం బింకం సడలలేదు. అవును నీ భార్య అందం అంతా ఆమె జాతులో వుందనుకుంటున్నావు గదూ! నువ్వు యింటికి వచ్చేటప్పటికి ముండనం జరిగిన నీ పెళ్ళాం నీకు దర్శన

మిస్తుంది"

వర్మ మొహం అంతా చెమటతో తడిసిపోయింది. "మిస్టర్ బాబా!" అంటూ యేదో అనబోయాడు. అటు వయిపు నుండి లైన్ కట్ అయిపోయింది.

వర్మ గాభరాపడుతూ కుర్చీలోంచి. హడావుడిగా లేచాడు. పరుగులాంటి నడకతో బయటకు వచ్చాడు. అంత వేగంతోనూ కారు ఎక్కాడు. "ఇంటికి పోనియ్" అన్నాడు. డ్రైవర్ను చూసి.

అయ్యగారి కంగారుని అర్థం చేసుకున్న డ్రయివర్ కారును ముందుకు వేగంగా దూకించాడు.

మరో పది నిముషాల్లో కారు బంగ్లా ముందు ఆగింది. కారులోంచి అదురుతోన్న గుండెలతో క్రిందకు దిగాడు వర్మ.

బంగ్లాలో స్మశాన నిశ్శబ్దం తాండవిస్తోంది.

వర్మ లోపలకు నడిచాడు. బెడ్రూమ్ గుమ్మం బయట, ఇన్స్పెక్టర్లూ, కాన్స్టేబుల్సూ, గుమిగూడి వున్నారు.

జరగకూడని దేదో జరిగిందని గ్రహించాడు వర్మ. అందర్నీ తప్పించుకొని లోపలకు వెళ్ళాడు. అతని భార్య మంచంమీద నిర్జీవంగా పడుంది. ఆమె అందమయిన వంకీల జుత్తంతా, జడగా మంచం ప్రక్కనే పడివుంది.

వర్మ మంచం దగ్గరకు అడుగులు వేశాడు. "శారదా!" అంటూ భార్య నడుంమీద పడిపోయి భోరుమని ఏడిచాడు.... పది నిముషాలు పోయాక తేరుకున్నాడు. "ఇంట్లో యింతా జరుగుతూంటే మీరేం చేస్తున్నారు?" అన్నాడు.

"సార్! అతను మీతో పనుందని వచ్చాడు. కాసేపు

గారాలు పోయింది ఊర్మిళ.

అవినాష్ కాదనలేకపోయాడు. "సరే నీ యిష్టం" అన్నాడు.

"థాంక్స్!" అంటూ అతడిని చుట్టేసింది.

అవినాష్ రెండు పెద్ద పెద్ద ఎయిర్ బాగ్ లు తీసుకు వచ్చి మంచంమీద పెట్టాడు. వాటిల్లో బట్టలు సర్దు కున్నారు. బ్రెడ్లూ, బిస్కట్లూ, గ్లూకోజ్, ఎలక్ట్రాల్ పేకెట్లూ, ఫ్లాస్కూ, వాటర్ బాటిలూ, ఒకటేమిటి కావలసిన సరంజామా అంతా సర్దేశారు. పిస్టల్సూ, హాండ్ గ్రెనేడ్లూ, డబుల్ బారల్ గన్నూ, మరో సంచిలో సర్దేరు.

అవినాష్—శ్రీపతి తనకు అందించిన ఫైలును తెర చాడు.

ఒక్కొక్క పేజీ తిరగేయసాగాడు. ప్రతీ పేజీ చివర ఖాదర్ బాబా ఫోటో అతికించి వుంది. ఒక ఫోటోకు మరో ఫోటోకూ పోలిక లేదు. ఆ ఫోటోలన్నీ ఖాదర్ బాబావే అంటే నమ్మశక్యం కాదు.

ప్రతి పేజీలో ఆ రోజు జరిగిన హత్యో, దోపిడీయో, మానభంగమో.... టైప్ చేయబడి వున్నాయి. ఆ దురాగతంలో బాబాకు సహాయపడిన వ్యక్తుల పేర్లూ.... ఇతర అనుమానితులూ.... ఆచూకీలూ.... పోయిన వస్తువులూ.... వాటి వివరాలూ.... పోగొట్టుకొన్న వాళ్ళ అడ్రెసులూ.... మానభంగాలవల్ల చనిపోయినవారి వివరాలూ.... అన్నీ వున్నాయి.

పేజీలను తిరగేస్తోన్న అవినాష్ మొహంలో ఆశ్చర్యం చోటుచేసుకుని, పేజీ పేజీకి అది రెట్టింపు.... రెట్టింపుకు రెట్టింపూ.... అయిపోతోంది.

"ఏమిటండీ! అంత సీరియస్‌గా చదువుతోన్నారు?" ఊర్మిళ ఆసక్తిగా అడిగింది.

"అదికాదు ఊర్మిళా! ఇన్ని దురాగతాలు జరిగాయా! కానీ ఒక్కసారి కూడా ఖాదర్‌బాబా అరెస్టు కాలేదు. కనీసం అతని అనుచరులు కూడా పోలీసులకు దొరకలేదు. ఒకళ్ళిద్దరు, అనామకులు దొరికినా.... వాళ్ళకు ఆ దొంగ తనంతో సంబంధం లేదని తెలిసిపోవటంవలన, పోలీసులు వాళ్ళని వదిలేశారు."

"విచిత్రంగా వుందే!...." ఊర్మిళ రెప్పలు తాటించింది.

మరో పావుగంటలో యిద్దరూ తయారయి జీపు ఎక్కారు.

టాంకు నిండా ఆయిల్ నింపుకుని, బంకు దగ్గర నుండి జీపు పాదేరువయిపు పరుగు తీయటం ఆరంభించింది.

## 4

తెల్లవారుజాము మూడు గంటలు దాటింది.

చలి విపరీతంగా వుంది. ఎముకలను తొలికేస్తోంది.

జీపు పాల్‌ఘాట్ రెస్టారెంట్ ముందు ఆగింది. ఇంకా రెస్టారెంటు తలుపులు పూర్తిగా తెరవలేదు. లోపల నుండి ఫలహారాలు తయారవుతోన్నట్లు వాసనలు, చప్పుళ్ళు వినిపిస్తోన్నాయి.

డ్రయివింగ్ సీట్లో కూర్చుని వున్న అవినాష్ క్రిందకు దిగాడు. సగందాకా తెరిచివున్న రెస్టారెంట్ షట్టర్ లోంచి లోపలకు చూస్తూ "కాఫీ వుందా?" అని అడిగాడు.

అయ్యప్పస్వామికి పూజ చేస్తోన్న నాయర్ వెనక్కి

ఆహ్వానించారు.

"నా పేరు అవినాష్! ఈ మధ్యనే పోలీస్ డిపార్టుమెంటులో రిక్రూటయ్యాను. శ్రీపతిగారు మిమ్మల్ని కలవమన్నారు" అంటూ లోపలకు వచ్చి తన ఐడెంటిటీ కార్డును అందించాడు అవినాష్.

మాష్టారు గాభరాపడుతూ తలుపు బిగించారు. రెండు నిముషాలు తలుపుకు ఆనుకొని నిలబడి "కూర్చోండి" అన్నాడు.

గుండ్రంగా వున్న పెద్దా కానీ చిన్నా కాని గది. నేలమీద తుంగతో చేసిన చాపలు పరచివున్నాయి. గది మధ్య పేముతో చేసిన గుండ్రటి బల్ల, బల్లమీద దళసరి గాజు పలక. దాని క్రింద భారత దేశ పటం. బల్లచుట్టూ పేముతో చేసిన నాలుగు కుర్చీలు, కుర్చీలలో స్పాంజ్ దిళ్ళూ. గోడలకు గాంధీ మొదలుగా అనేకమంది నాయకుల తైలవర్ణ పటాలు.

ఓ ప్రక్కగా ఏసుక్రీస్తు శిలువ. శిలువ క్రింద రోజ్ వుడ్ బల్ల. దాని కిరువైపులా కొవ్వొత్తి స్టాండ్లూ, వాటి మధ్య బైబిల్. ఆ బల్లకు కొంచెం ఎడంగా పెద్ద పుస్తకాల రేక్కు, మరోవైపు టేకు బీరువా.

ఆ గదిని సర్దిన తీరుకు ఆశ్చర్యపోయింది ఊర్మిళ.

మాష్టారు ఓ కుర్చీలో కూర్చున్నారు.

ఆయనకు ఇరుప్రక్కలా అవినాష్, ఊర్మిళ కూర్చున్నారు.

మాష్టారు గొంతు సవరించుకున్నారు. "శ్రీపతి నాకు మెసేజ్ పంపారు" అన్నారు.

"చెప్పారు."

"మీ నాన్నగారు నాకు బాగా తెలుసు."

అవినాష్ కళ్ళలో నీళ్ళు తిరిగాయి.

"ఆయన బాబాతో ఒంటరిగా తలపడే అనవసరంగా ప్రాణాలు కోల్పోయారు."

"............"

"బాబూ! పెద్దవాడిని చెబుతున్నాను. ఇది నీ ఒక్కడికల్లా అయ్యేపని కాదయ్యా!"

"మరెలా మాస్టారూ! మొత్తం పటాలం అంతా రావాలా?"

"అలాగని కాదు."

"మరి నా బదులు మరొకరొచ్చినా అంతే కదా మాస్టారూ! మీరు నామీద వున్న అభిమానం కొద్దీ ఇలా చెబుతోన్నారు."

"అవును బాబూ! నువ్వు చెబుతోన్నదీ నిజమే!" అని "ముందు మీరు స్నానాలు చేసి విశ్రాంతి తీసుకోండి. తరవాత మాట్లాడుకుందాం!" అన్నారు.

"స్నానానికేముంది మాస్టారూ! ముందు విషయాని కొద్దాం."

అతని కార్యదీక్షను మెచ్చుకొన్నారు మాస్టారు. "అసిరమ్మా!" అని పిలిచారు.

"దొరా!" అంటూ లోపలనుండి పాతికేళ్ళ పడుచు ఆ గదిలోకి వచ్చింది.

ఆమె అందాన్ని చూసి "కొండమల్లి" అనుకున్నాడు అవినాష్. అంతలోనే తమాయించుకున్నాడు. అతని అవస్థ చూసి కిసుక్కుమని నవ్వబోయి ఆగింది ఊర్మిళ. అది చూసి అవినాష్ మొహం ఎర్రనయింది.

"బ్రెడ్ కాల్చి! ఆమ్లెట్లు వెయ్యి!" అన్నారు మాస్టారు.

వాడి స్థావరం ప్రస్తుతం చింతపల్లి అడవులలో వుంది. ఆ చుట్టుపక్కల వున్న గూడాలలో వాడి అనుచరులు యథేచ్ఛగా తిరుగుతూ వుంటారు. పోలీసు రెయిడింగ్ జరిగితే వారి సంగతి గూడెం ప్రజలు పోలీసులకు చెప్పరు. దానికి రెండు కారణాలున్నాయి. ఒకటి వాడిచ్చే డబ్బుకు ఆశపడి. రెండు చెపితే చంపేస్తా రేమోనని భయపడి."

అనిరమ్మ అక్కడకు రావడంతో మాస్టారి ప్రసంగం ఆగిపోయింది.

రోస్టు చేసిన బ్రెడ్ ముక్కలనూ, ఆమ్లెట్లనూ టేబిల్ మీద వుంచి, నీళ్ళు తేవటానికి వెళ్ళింది అనిరమ్మ.

తినుబండారాలను — మాస్టారు మూడు ప్లేట్లలో సర్దేరు. ఊర్మిళ ఆయనకు సాయపడింది.

పదినిముషాలలో తినటం పూర్తయింది.

అనిరమ్మ వాళ్ళకు టీ అందించింది.

ప్లేట్లనూ, టీ కప్పులనూ తీసుకుని లోపలకు వెళ్ళి పోయింది.

మాస్టారు మళ్ళా మొదలుపెట్టారు:

"నా కందిన సమాచారం ప్రకారం ఖాదర్ బాబా ప్రస్తుతం తన స్థావరంలోనే వున్నాడు. ఇంకా కొంత కాలం అక్కడే వుంటాడు. మీరు అతని స్థావరం దగ్గరకు చేరుకుని వాడిని లొంగదీసుకోండి" అన్నారు.

"అతని స్థావరం ఎక్కడో చెప్పగలరా మాస్టారూ?" నిదానంగా ప్రశ్నించాడు అవినాష్. టేబిల్ మీద వున్న మ్యాప్‌ను చూపించారు మాస్టారు.

అవినాష్, ఊర్మిళ మ్యాప్ మీదకు దృష్టి సారించారు.

మాస్టారి చూపుడు వ్రేలు ఒక వృత్తం మీదికి వెళ్ళింది.

"ఇది మినములూరు. ఈ కొండల్లో ఎత్తయిన ప్రాంతం. ఇక్కడ ఎరుకనాయుడని ఓ చిన్న హోటల్ నడుపుతుంటున్నాడు. బాబాకూ అతని ముఠావాళ్ళకూ ఎరుకనాయుడు మీడియేటర్. అతడిని మీ నాన్నగారు చాలాసార్లు యింటరాగేట్ చేశారు. ఫలితం కనిపించ లేదు. వాడిమీద నిఘా వేసినా ఫలితం లేకపోయింది. మీకు ఈ మ్యాప్ లో కనిపిస్తోన్న చిన్న చిన్న వృత్తాల్లో ఎరుకనాయుడులాంటి వాళ్ళు వున్నారు. వాళ్ళను ఏం చేసినా ప్రయోజనంలేదు" అని కాసేపు ఆగి చూపుడు వేలును పెద్ద వృత్తం దగ్గర ఆపాడు మాస్టారు. అక్కడ ఆయన చెయ్యి చిన్నగా వణికింది.

"ప్రస్తుతం వాడి స్థావరం యిక్కడే వుంది" అన్నారు.

"థాంక్యూ మాస్టారూ! థాంక్యూ!" అవినాష్ ఉత్సాహంగా కదిలాడు.

"మరీ అంతగా భుజాలెగరెయ్యకు. అతని స్థావరం యిరవై మైళ్ళ వ్యాసార్థం లోపల వుంది. ఈ ప్రదేశాన్ని గాలించటానికి రోజులు పడుతుంది. లోగడ హెలికాప్టర్ల మీద కూడా సెర్చ్ జరిగింది. స్థావరం కనిపించలేదు."

అవినాష్ నీరు కారిపోయాడు. "స్థావరం అక్కడ వుందని మీకెలా తెలుసు?" అన్నాడు.

"బాబా అనుచరులను వెంబడించిన పోలీసులు సరిగ్గా యీ సర్కిల్లోనే తమ ప్రాణాలను కోల్పోయారు. ఇటునుండి బయలుదేరిన గుర్రాలు చింతపల్లి దరిదాపుల్లో మాయం అవుతోన్నాయి. పైగా ఆ ప్రాంతం యిక్కడి వాళ్ళకు ఒక ప్రొహిబిటెడ్ ఏరియా—ఆ ప్రాంతం

